RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి75 పేజీలు 04 శుక్రవారం29 ఆగస్టు2025



# ప్రభుత్వం మేల్కొని ఉంటే ఇంత నష్టం జరిగేదా..

## మన హెలికాప్టర్లు బీహార్ లో తిరుగుతున్నాయి

మన సాక్షి గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదలు ముంచెత్తుతుంటే..మూసీ సుందరీకరణపై సమీక్షనా.. అంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.ఇవాళ్నేమో రాష్ట్రానికి ఒలింపిక్ ఎట్ల తేవాలని చర్చిస్తున్నట్టు ఇందాకనే టీవీల్లో చూశాం. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడెల్ వాయించుకుంటూ కూర్చున్నాడట.. అలా రాష్ట్రం వరదల్లో ఉంటే మూసీ సుందరీకరణ ముఖ్యమా..? రాష్ట్రానికి ఒలింపిక్ తేవాలని చర్చ చేయడం ముఖ్యమా..? ప్రస్తుతం పంట నష్టం ఎంత జరిగింది..? ఆస్తి, ప్రాణ నష్టం ఎంత జరిగింది..? ఎంత మంది విపత్తుల్లో ఉన్నారు..? అని చూడడం ముఖ్యమా అని కేటీఆర్ ప్రశ్నించారు.మన రాష్ట్రానికి చెందిన హెలికాప్టర్లు బీహార్ ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నాయి. ఇంకా ఎక్కడెక్కడ్నో తిరుగుతున్నయ్ తప్ప సామాన్యులకు అందుబాటులో లేవు. ఖమ్మంలో వరదలు వస్తే పట్టించున్న నాథుడు లేడు. ముగ్గురు మంత్రులున్నా ఖమ్మం జిల్లాకు హెలికాప్టర్‌ను పంపలేదు. చివరకు ఇవాళ నర్మాలలో చిక్కుకున్న ఐదుగురిని ఎన్డీఆర్ఎఫ్ హెలికాప్టర్ వచ్చి కాపాడింది. ఒక వ్యక్తి వరదలో కొట్టుకుపోయాడు. కొంత ఆస్తి నష్టం, పంట నష్టం కూడా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోయేది. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఎక్కడైతే పంట నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలి. ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి. కూలిపోయిన ఇండ్లకు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే



మన సాక్షి గొంతుక డెస్క్ వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు.సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. స్ట్రాటజిక్ లోకేషన్‌లో కట్టిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు తెలంగాణకు గుండెవంటిదన్నారు రేవంత్‌రెడ్డి. గతంలో నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే దశాబ్దాలుగా ఎల్లంపల్లి నిలబడిందన్నారు..ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు.. బీఆర్ఎస్ హయాంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లను ఒకే రకమైన సాంకేతికతతో కట్టారని చెప్పారు రేవంత్‌రెడ్డి. ఈ బ్యారేజీలన్నింటికి డిజైన్‌తో పాటు నిర్మాణం, నిర్వహణలో కూడా లోపాలు ఉన్నాయన్నారు. ఈ బ్యారేజీల్లో నీటినిల్వ క్షేమం కాదని ఎన్డీఎస్ఏ చెప్పిందని.. కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ విషయంలో కొందరు స్వాతిముత్యంలా నటిస్తున్నారంటూ పేర్కొన్నారు.



# సజ్జనార్ పద్ధతి మార్చుకోవాలి

మన సాక్షి గొంతుక డెస్క్ సజ్జనార్ ముఖ్యమంత్రినా..? మంత్రినా..? ఎండీ నా..? అని కూనంనేని సంచలన వ్యాఖ్యలు చేశారు. కార్మికుల పట్ల ఆయన ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని, సజ్జనార్ పద్ధతి మార్చుకోవాలని సూచించారు. సజ్జనార్ ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ ఉండవచ్చు, కానీ అట్లాంటి భయానక వాతావరణం ఆర్టీసీ కార్మికుల పట్ల సృష్టించడం సరైంది కాదని మండిపడ్డారు. కార్మికుల పట్ల సజ్జనార్ పద్ధతి మార్చుకోక పోతే సజ్జనార్‌పై ప్రత్యేక ఉద్యమాలు రూపొందించాల్సి వస్తుందని సజ్జనార్‌కు గుర్తు చేస్తున్నామని సంచలన వ్యాఖ్యలు చేశారు.



# బండి సంజయ్ రియల్ హీరో

మన సాక్షి గొంతుక డెస్క్ నర్మాల గ్రామంలో వరదల్లో చిక్కుకుపోయిన 5 గురు వ్యక్తులను కాపాడేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిన్నటి నుండి చేసిన కృషి ఫలించింది. ఆర్మీ హెలికాప్టర్లను ప్రత్యేకంగా రప్పించి బాధితులను ఎయిర్ లిఫ్ట్ చేసి కాపాడారు. దీంతో ప్రాణభయంతో వరదల్లో చిక్కుకుని బిక్కుబిక్కుమంటున్న బాధితులు క్షేమంగా బయటకు రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. కేంద్ర మంత్రి చేరుకోగానే క్షేమంగా బయటపడ్డ బాధితులు బండి సంజయ్ వద్దకు వచ్చి తమ ప్రాణాలను కాపాడినందుకు ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు నర్మాల గ్రామస్థులతోపాటు అక్కడికి వచ్చిన జనమంతా బండి సంజయ్ ను "రియల్ హీరో" అంటూ అభివర్ణించారు.

# స్టాలిన్‌ది కపట రాజకీయం



మన సాక్షి గొంతుక డెస్క్ స్టాలిన్‌పై అన్నామలై విమర్శలు గుప్పించారు. స్టాలిన్ బీహార్ పర్యటన కేవలం రాజకీయ కపటమేనని వ్యాఖ్యానించారు. బీహారీయులపై డీఎంకే చూపిన అసహనాన్ని కప్పిపుచ్చుకునేందుకే యాత్ర అని తెలిపారు. ముగ్గురు నేతలు నిస్సహాయ రాజవంశీయులుగా అభివర్ణించారు.

## వినాయక చవితి సందర్భంగా
# పోలీసుల సూచనలు



మన సాక్షి గొంతుక/ మహమ్మదాబాద్/గండీడ్ ప్రతినిధి: వినాయక చవితి ఉత్సవాలను సురక్షితంగా, శాంతియుతంగా జరుపుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లాలోని మహమ్మదాబాద్, గండీడ్ మండల ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో భక్తులు పాటించాల్సిన భద్రతా చర్యలను వివరించారు. గణేష్ మండపాల ఏర్పాటు కోసం పోలీసు శాఖ అందించిన ఆన్‌లైన్ లింక్ ద్వారా దరఖాస్తు చేయాలని, ఇది సక్రమమైన అనుమతులు పొందడంలో సహాయపడుతుందని ఎస్సై సూచించారు. శబ్ద కాలుష్యం, ట్రాఫిక్ ఇబ్బందులను నివారించేందుకు మండపాల వద్ద డీజే, సౌండ్ బాక్సుల వాడకంపై నిషేధం విధించారు. అలాగే, మండపాలను రహదారులకు అడ్డంగా ఏర్పాటు చేయరాదని హెచ్చరించారు. రాబోయే మూడు రోజులు వర్షాలు, బలమైన గాలులు ఉండే అవకాశం ఉన్నందున, మండపాల నిర్మాణం బలంగా ఉండేలా చూసుకోవాలని, వాతావరణ అస్థిరత వల్ల కూలిపోయే ప్రమాదాన్ని నివారించాలని సలహా ఇచ్చారు. విద్యుత్ సరఫరా సురక్షితంగా ఉండేలా, షార్ట్ సర్క్యూట్, కరెంట్ షాక్ వంటి ప్రమాదాలను నివారించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని, దీపాలు బట్టలకు తగలకుండా చూడాలని సూచించారు. మండపాల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, 24 గంటలూ నిర్వాహకులు విధులు నిర్వర్తించాలని కోరారు. ఇది భద్రతను పెంపొందిస్తుందని తెలిపారు. వినాయక చవితిని కుటుంబ సభ్యులు, స్నేహితులతో శాంతియుతంగా జరుపుకోవాలని, పోలీసు సూచనలు పాటిస్తూ గణపతి ఆశీస్సులు పొందాలని ఎస్సై శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ పోలీసు శాఖ సూచనలను అనుసరించి, భక్తులు సురక్షితంగా, ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరింది.



## బాలాపూర్ భారీ గణనాథుడి సన్నిధిలో
# ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలో బాలాపూర్ లో ని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాలాపూర్ గ్రామంలో ప్రతిష్ఠించిన భారీ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, పట్లోళ్ల యువకిశోరం కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %-% "గణనాథుడి సాక్షిగా తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. బాలాపూర్ బీసీ యూత్ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, ఒంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, మున్నా, జూకంటి సురేష్ గౌడ్, అరవింద్ గౌడ్, కొప్పుల రాజు, తిమ్మని గిరేష్, ఒంగేటి అశ్విన్ రెడ్డి, ఎల్మటి సుమంత్ రెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, అలాగే మాజీ కార్పొరేటర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, స్థానిక నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 28, (మనసాక్షి గొంతుక) :సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరిసరాలు, హాస్టల్ భవనం, కిచెన్, వాటర్ ప్లాంట్ లను ఎమ్మెల్యే పరిశీలించారు. పాఠశాల పరిసరాలు, టాయిలెట్స్ సరిగా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే టాయిలెట్స్, డ్రైనేజి, స్ట్రీట్ లైట్స్ మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు పూర్తి చేయాలనీ సంబందింత అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంచినీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకుంటూ విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మీకు అన్ని రకాల వసతులు కల్పించె బాధ్యత నాదని, దానికి మీరు చేయాల్సింది బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు. ఆదిశగా ఉపాధ్యాయులు ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఇంటర్ విద్యార్థులు ఎన్ఐటి, ఐఐటిలలో సీట్లు సాధించేలా శిక్షణ అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మిక సమాఖ్య (సి.కా.స) అశోక్

మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//సింగరేణి పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులారా... శ్రమ దోపిడీ విముక్తి కోసం...గత పోరాటాల వారసత్వాన్ని కొనసాగించండి...సింగరేణిలో 60 వేల మంది కాంట్రాక్టు కార్మికులు అతి తక్కువ వేతనానికి ఎక్కువ గంటలు పని చేస్తూ శ్రమ దోపిడీకి గురవుతున్నారు. పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తూ ఎలాంటి హక్కులు పొందలేక




పర్మినెంట్ కార్మికుల కంటే అత్యధిక దోపిడీకి గురవుతున్నారు. కాంట్రాక్టు కార్మికుల శ్రమ దోపిడికి ఫలితంగానే సింగరేణి అధిక లాభాలను గడిస్తుంది.(ఐ ఎన్ టి యు సి), (ఏ ఐ ఎఫ్ టి యు)అండదండలతో పర్మినెంటు కార్మికుల శ్రమ దోపిడీ చేస్తూ, యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుంది. కాంట్రాక్టు కార్మికులు సమాన పనికి సమాన వేతనం సాధింపు దిశగా పోరాటాలు చేపడుతూ లాభాల్లో 30 వేల రూపాయలకు తక్కువ కాకుండా లాభాల వాటాను డిమాండ్ చేస్తూ, విధి నిర్వహణలో ప్రమాదాలు సంభవిస్తే కంపెనీ చికిత్సతో పాటు చికిత్స కాలం పూర్తి వేతనం చెల్లించాలని తదితర ప్రధాన హక్కులతో పాటు కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంటు చేయాలనే డిమాండ్ తో గత పోరాటాల స్ఫూర్తితో కాంట్రాక్టు కార్మికులు పోరాటాలకు సిద్ధపడాలని ఈ పోరాటాలకు విప్లవ సంఘాలు ఐక్య కూటమిగా ఏర్పడి హక్కులు సాధించే వరకు క్రియాశీల పోరాటాలు చేపట్టాలని పిలుపునిస్తున్నాము. సింగరేణికి వచ్చిన పూర్తి లాభాలను ప్రకటించి, 40 శాతం లాభాల వాటా ప్రకటించాలనే కనీస పద్ధతిని పాటించకుండా ప్రతి సంవత్సరం 1 శాతం, అరకొరగా 2 శాతాన్ని ఇస్తూ యాజమాన్యం. ప్రభుత్వాలు తమ ఘనతగా ప్రకటించుకోవడం, దీనిని ఇదేదో గొప్ప విజయంగా చెప్పుకుంటున్న ,( ఏఐ టి యు సి), (టి బి జి కే ఎస్) బ్రోకర్ లీడర్లు ఇప్పటికైనా తమ దళారి విధానాన్ని మానుకొని కాంట్రాక్టు కార్మికులకు రూ.30 వేలకు తగ్గకుండా, పర్మినెంటు కార్మికులకు 40 శాతం లాభాల వాటాను ఇప్పించాలని, అందుకు గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు బాధ్యతగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రాతినిధ్య( ఐ ఎన్ టి యు సి )సర్కార్ సంఘం కనీస వేతన బోర్డ్ చైర్మెన్ మంత్రుల సేవలో నిత్యం మునిగి తేలుతూ, తన ప్రాబల్యాన్ని చూపెట్టుకుంటూ, పైరవిలతో అవినీతి అక్రమాలతో వందల కోట్లు ఆర్జిస్తున్న జనక్ ప్రసాద్ ఊకదంపుడు ఉపన్యాసాలు మాని అన్ని వర్గాల కార్మికులకు న్యాయం జరిగేలాగా ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని ఒప్పించి, కార్మికుల హక్కులు, డిమాండ్ లను అమలు చేపిందాలని డిమాండ్ చేస్తున్నాము. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కార్మిక వ్యతిరేక చర్యలను మానుకోవాలని, లేనట్లయితే కార్మికులే ఆ సంఘాల నాయకులకు తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరిస్తున్నాము.







## గంగమ్మను స్వాగతించిన
# మండల కాంగ్రెస్ పార్టీ ఏళ్ల బాల్ రెడ్డి

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు భారీ వర్షాలు నేపథ్యంలో ముస్తాబాద్ మండలంలోని కొండాపూర్ రామలక్షణ పల్లె ఆవునూర్ గ్రామాల్లో పర్యటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాగు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి , అత్యవసరమైతే తప్ప బయటకి రాకూడదు అన్నారు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలు ఒకపక్క ఆనందం మరోపక్క విషాదంగా ఉన్నాయి కావున రైతులు పశువుల కాపర్లు అప్రమత్తంగా ఉండాలి పొలాల వద్దకు వెళ్ళినప్పుడు విద్యుత్ తీగలను గమనిస్తూ ఉండాలి అన్నారు గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు మరియు కరెంటు సంబంధించి పనులు చాలా జాగ్రత్తగా ఉండాలి అన్నారుఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ మండల ఉపాధ్యక్షులు తాడేపూ కొమురయ్యా యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాళ్ళ విజయ్ రెడ్డి సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎదునూరి భానుచందర్ ఎద్దండి మహేందర్ రెడ్డి ఉచ్చిడి బాల్ రెడ్డి గూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు చాకలి బాబు మామిండ్ల ఆంజనేయులు కొండాపూర్ రామలక్ష్మణపల్లె ఆవునూర్ తుర్కపల్లి గ్రామ శాఖ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు



## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరిన పులి శ్రీకాంత్ పటేల్...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 28 హైదరాబాద్ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నాయకులు, కార్యకర్తలు, అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు స్థానికంగా అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ పులి శ్రీకాంత్ పటేల్ విజ్ఞప్తి చేశారు. చెరువులు, కల్వర్టులు, బ్రిడ్జిల దగ్గరకు వెళ్ళవద్దు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకండి. కరంటు స్తంభాలు, వైర్లను ముట్టుకోవద్దు. చిన్న పిల్లలను ఇంట్లోనే ఉంచండి, బయటకు రానివ్వద్దు. అప్రమత్తంగా ఉండాలి అని పులి శ్రీకాంత్ పటేల్ విజ్ఞప్తి చేశారు.

## ఎస్ జి ఓ జిల్లా
# కార్యాలయం ప్రారంభం

మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లాజిల్లాలో స్కౌట్స్ %డ% గైడ్స్ నూతన కార్యాలయాన్ని ఎస్ జి ఓ జిల్లా కమిషనర్ కె.రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవాస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో స్కౌట్స్ %డ% గైడ్స్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రతి పాఠశాలలో యూనిట్లు ఏర్పాటు చేసి ఎక్కువమంది విద్యార్థులను చేర్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు కార్యక్రమంలో జిల్లా ఎస్ జి ఓ కమిషనర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,స్కౌట్ మాస్టర్లు, గైడ్ క్యాప్టెన్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## ఓటరు జాబితాలో పేర్లు సరిచూసుకోవాలని
# అధికారుల సూచన

మహమ్మదాబాద్, ఆగస్టు 28 (మన సాక్షి గొంతుక ప్రతినిధి): మహమ్మదాబాద్ మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో ప్రదర్శించిన ఓటరు జాబితాలో తమ పేర్లను పరిశీలించి, ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సవరించుకోవాలని పంచాయతీ అధికారులు సూచించారు. ఇంటి పేరు, ఆధార్ కార్డు వివరాలు, ఇంటి అడ్రస్‌లో లోపాలు ఉంటే స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించి సరిచేయాలని సలహా ఇచ్చారు. మహమ్మదాబాద్ మండలంలోని గ్రామ పంచాయతీలలో ఓటరు జాబితా ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఓటు హక్కు కలిగి ఉండి, జాబితాలో పేరు నమోదు కానివారు లేదా ఒకే కుటుంబ సభ్యుల పేర్లు వేర్వేరు వార్డులలో నమోదైన వారు, సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి సవరణలు చేసుకోవాలని అధికారులు తెలిపారు. అలాగే, 18 ఏళ్లు నిండిన నూతన యువత తమ పేర్లను ఓటరు జాబితాలో చేర్చుకోవడానికి 'మీ సేవ' కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకొని, సంబంధిత మండల తాహసిల్దార్‌కు సమర్పించాలని సూచించారు. సందర్భంగా గురువారం నంచర్ల గ్రామంలో ఓటరు జాబితా విడుదల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సివియర్ వార్డ్ సభ్యుడు జే. వీరాజీ, మాజీ ఉప సర్పంచ్ డి. పావని వెంకట్, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జి. లక్ష్మికాంత్ రెడ్డి, వి. లక్ష్మికాంత్ రెడ్డి, ఎస్. శ్రీనివాస్, సి. అంజిలయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఓటరు జాబితా సవరణలు, నూతన ఓటరు నమోదు కోసం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో కీలకమైన అంశమని, సరైన వివరాలతో జాబితాలో నమోదు చేసుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ తమ హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# బషీర్ బాగ్ రక్తపాతానికి నేటికీ 25 ఏళ్ళు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 28 హైదరాబాద్ విద్యుత్ చార్జీలకు నిరసనగా ప్రజా పోరాటం దమణ కాండకు చిహ్నంగా నిలిచిన బషీర్ బాగ్ రక్త పాతానికి నేటికీ 25 సంవత్సరాలు గడిచిపోయింది. అనర్గళంగా పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా నాటి చంద్రబాబు సర్కారుపై రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహం వెల్లువెత్తిన నేపథ్యంలో ఎగిసిన ఉద్యమం అది. అది 2000 ఆగస్టు 28న చలో అసెంబ్లీ నినాదంతో మొదలెట్టిన ఆనాటి ఉద్యమం నిరసనకారులపై పోలీసుల లాటి ఛార్జ్ చేయగా రాళ్ల వర్షంతో వారంతా తిరగబడ్డారు. పోలీసులు తుపాకులు ఎక్కు పెట్టగా రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ రెడ్డి ఆశువులు భాసారు. ఈ ఉద్యమం నుండి టిఆర్ఎస్ పార్టీ పురుడు పోసుకుంది. ఆనాటి డిప్యూటీ స్పీకర్ కు కెసిఆర్ లేక ద్వారా ప్రభుత్వానికి అసంతృప్తి తెలుపుతూ తెలుగుదేశం పార్టీకి పదవికి రాజీనామా చేశారు. పరోక్షంగా బషీర్ బాగ్ దమనకాండ టిఆర్ఎస్ పార్టీ పురుడు పోసుకోవడానికి ఒక కారణమైందని చెప్పవచ్చు. ఆనాడు పెరిగిన విద్యుత్ చార్జీల వల్ల తెలంగాణ ప్రాంతానికి గలిగే నష్టాలను వివరిస్తూ అనర్గళంగా అసెంబ్లీలో కేసీఆర్ ప్రసంగించి తెలంగాణ ప్రజల నుండి మన్ననలు పొందారు. ఆనాటి ఉద్యమాన్ని పునాదిగా మలుచుకుని తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ టిఆర్ఎస్ పార్టీ పూర్తిగా ప్రజల మధ్యలో ఉండిపోయింది.





# టెక్ మహీంద్రా యూనివర్సిటీ వద్ద
# ఏబీవీపీ ధర్నా...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 28 హైదరాబాద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బహదూర్ పల్లి టెక్ మహీంద్రా యూనివర్సిటీలో గత వారం రోజుల క్రితం ఐదుగురు విద్యార్థులు డ్రగ్స్ గంజాయితో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఆ విషయంపై విసి స్పందించకపోవడం పట్ల అఖిలభారత విద్యార్థి పరిషత్. టెక్ మహేంద్ర యూనివర్సిటీ గేట్ ముందు భారీ ధర్నా నిర్వహించింది. ఏబీవీపీ కూకట్ పల్లి విభాగానికి చెందిన కన్వీనర్ నగేష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున విద్యార్థులు యూనివర్సిటీ గేట్ ముందు బైఠాయించి గంజాయి డ్రగ్స్ తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని వీసి తీరు పట్ల వారు నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రతను గాలి కోదిలి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న టెక్ మహీంద్రా యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలని కన్వీనర్ నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత విద్యార్థి పరిషత్ విద్యార్థులు వందల సంఖ్యలో పాల్గొన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విద్యార్థులకు నచ్చజెప్పి ధర్నాను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. యాజమాన్యంతో మాట్లాడి ఆ ఐదుగురు విద్యార్థులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని నచ్చజెప్పడంతో విద్యార్థులు ధర్నాను ఉపసంహరించుకున్నారు.



# కదిలే గుర్రపు రథం
# వారిని కదిలిస్తే కన్నీళ్లే...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 28 హైదరాబాద్ కూకట్ పల్లి ప్రాంతంలో వినాయక చవితి మొదలుకాకముందు రెండు రోజుల ముందు నుండి గుర్రపు రథాలు అక్కడ కనిపించగా మన సాక్షి వారిని పలకరించగా గణపతి శోబయాత్రలో వినూత్నంగా గుర్రపు రథాలను ఏర్పాటు చేస్తారని దానికోసం కుటుంబం పోషణ కోసం వినాయక చవితి ముందు నుండి ఇక్కడ ఉంటామని వారు తెలియజేశారు. వినాయక చవితి వస్తే ఎక్కడ లేని సందడి హైదరాబాద్ నగర్ వ్యాప్తంగా ఉంటుంది. ఎక్కడినుండో ఈ గుర్రపు బండ్లతో నగరానికి వచ్చి కూకట్ పల్లి వివేకానంద నగర్ వద్ద రోడ్డుపై మూడు రోజులు నుండి ఎండనక వాననక గుర్రపు బండి లోనే ఉన్నది తిని వారిని పిలిచే వారి కోసం ఎదురుచూస్తున్నారు. ఏడాది మొత్తంలో వినాయక చవితి సీజన్ లో మాత్రమే వారికి పని ఉంటుందని కుటుంబ కష్టాలన్నీ చిత్ర విచిత్రంగా ఉంటాయని బతుకు దెరువుకై కుటుంబానికి దూరంగా ఈ పది రోజులు ఉండాలని దొరికితే పని లేదంటే బాధతో తిరిగి వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో వారికి పని లభించాలని మన సాక్షి మనసారా కోరుకుంటుంది.

# ఆధార్ నమోదు కేంద్రాన్ని
# సద్వినియోగం చేసుకోవాలి



స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 28, (మనసాక్షి గొంతుక): పాఠశాలల విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి జి కొమురయ్య అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు మరియు రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ఆధార్ నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర మరియు జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారం పాఠశాలలో నమోదైన ప్రతీ విద్యార్థిని, విద్యార్థికి ఆధార్ కార్డు తప్పకుండా ఉండాలని అన్నారు. ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు ఉంటే చేసుకోవాలని పేర్కొన్నారు. మండల పరిధిలో విరంచి ఏజెన్సీ వారి ఆధ్వర్యంలో రెండు సెంటర్ లు ఘన్‌పూర్, ఇప్పగూడ గ్రామంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఘన్‌పూర్ స్టేషన్ మునిసిపాలిటీ పరిధిలోని అన్ని రకాల యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారి విద్యార్థిని, విద్యార్థులకు ఆధార్ నమోదుకు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మిసరగండ్ల సంపత్, ఎమ్మార్సీ సిబ్బంది గిరి, లవన్, రమేష్, ఆధార్ సెంటర్ ఇంచార్జ్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించండి... ఏడీఈ అనురాధ



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్లిగత రెండు రోజుల నుండి నిరంతరం కురుస్తున్న భారీ వర్షాలకు గణేష్ మండపాలలో ఏర్పాటుచేసిన విద్యుదీకరణ పనులను నిర్వాహకులు మరియు ఎలక్ట్రీషియన్స్ ఎప్పటికప్పుడు పరిశీలించుకుని విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా మధిర సబ్ డివిజన్ ఏడీఈ అనురాధ తెలియజేస్తున్నారు. మండపాల వద్దకు వచ్చే భక్తులకు అసౌకర్యంగా మరియు ప్రమాద భరితంగా విద్యుత్ సర్వీస్ వైర్లు క్రిందకు వేలాడేటట్లుగా లేకుండా చేయడం,అదేవిధంగా వర్షం కారణంగా మండపాల ముందు నిల్వ ఉండే నీటిలో విద్యుత్ సరఫరా వైర్లు లేకుండా జాగ్రత్త వహించడం మరియు స్విచ్ బోర్డులను మండపాల్లో పిల్లలకు పెద్దలకు అందకుండా ఉండే రీతిలో ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నారు. మండపాలలో మరియు ప్రాంగణంలో విద్యుత్ సరఫరా అయ్యే సమయంలో ఏమాత్రం అప్రమత్త వహించిన విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది కావున నిర్వాహకులు మరియు ఎలక్ట్రీషియన్స్ తగు జాగ్రత్తలు వహించవలసిందిగా కోరుతున్నాము.

# జర్నలిస్ట్ కేపీ వాహనం ధ్వంసం
# కేసులో మిస్టరీ వీడింది

### ప్రధాన నిందితుడు ఖలీల్ సీసీ కెమెరా ఫుటేజ్‌తో పోలీసులు క్లారిటీ

### దాడి వెనుక మరికొందరి హస్తం ఉన్న అవకాశంపై దర్యాప్తు కొనసాగింపు




షాద్‌నగర్, ఆగస్టు 29 (మన సాక్షి గొంతుక):సీనియర్ జర్నలిస్టు, టిడబ్ల్యూజేఎఫ్ నేత ఎం.డి ఖాజా పాషా (కేపీ) తార్ వాహనం ధ్వంసం కేసులో మిస్టరీ వీడింది. రైతు కాలనీలో గత వారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వాహనం అద్దాలను ధ్వంసం చేయగా, ఈ ఘటన స్థానికంగా పెద్ద సంచలనం రేపింది.షాద్‌నగర్ సీఐ విజయ్‌కుమార్ నేతృత్వంలో పోలీసులు ముమ్మర దర్యాప్తు జరిపి, అదే కాలనీకి చెందిన ఎం.డి ఖలీల్ ప్రధాన నిందితుడని గుర్తించారు. సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా ఖలీల్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ మీడియాకు తెలిపారు. గతంలో జర్నలిస్టు కేపీపై ఖలీల్ పెట్టిన కేసులు కోర్టులో కొట్టివేయబడటం, ఇటీవలి వాగ్వాదాలు ఈ దాడికి కారణమని పోలీసులు తేల్చారు.అయితే ఈ వ్యవహారంలో మరికొందరి హస్తం కూడా ఉన్న అవకాశముందని, ఆ దిశగా దర్యాప్తు కొనసాగుతోందని సీఐ స్పష్టం చేశారు.జర్నలిస్టు కేపీ మాట్లాడుతూ "గతంలోనూ కొందరి ప్రోత్సాహంతో నా మీద తప్పుడు కేసులు పెట్టారు. ఇప్పుడు అదే శక్తులు వాహనం ధ్వంసానికి ప్రేరేపించాయి" అని ఆరోపించారు. జర్నలిస్టు సంఘాలు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా పోలీసు వ్యవస్థ కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశాయి.

### గణపతిన.వరాత్రులు ప్రత్యేక పూజలునిర్వహించిన
# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం



మన// సాక్షి// గొంతిక// గోదావరిఖని//రామగుండం కార్పొరేషన్ ఏరియా శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మరియు వారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గణపతి నవరాత్రుల శుభ సందర్భంలో విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణపతి నవరాత్రులలో భాగంగా నిర్వహించిన ఈ పూజల్లో ఎమ్మెల్యే దంపతులు సంప్రదాయబద్ధంగా పాల్గొని, ప్రజల అశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి చెందాలని, రామగుండం నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంటా ఆనందం నెలకొనాలని గణనాయకుడిని ప్రార్థించారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు%స్త్ర% మరియు ప్రజలు కూడా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# అర్హులైన నిరుపేదలకే
# ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



మన సాక్షి గొంతుక నాగార్జున సాగర్ నియోజకవర్గం ప్రతినిధి లింగారెడ్డి నక్కల అర్హులైన నిరుపేదలు అనేక సంవత్సరాలుగా ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని ముకుందాపురం గ్రామంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. గత 10,12 సంవత్సరాలుగా ఇండ్లు లేక నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని వారిని గుర్తించడంలో స్థానిక నాయకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అర్హులకు కాకుండా అనా ర్హులను ఎంపిక చేశారని మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు విద్యుత్ మీటర్లు ఇంటి పన్నులు కడతానే ఇస్తామని అభ్యంతరాలు పెడుతున్నారని, ఇంటి స్థలాలు ఉండి ఇల్లు లేని వారికి గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో లిసిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు మలికంటి చంద్రశేఖర్, పోలోజు సుదర్శన్, లెంకలపల్లి పరిపూర్ణాచారి, రామ్ మల్లయ్య, రొయ్య శ్రీను, చిట్టిమల్ల నవీన్, కొండబోయిన వెంకన్న, సలికంటి పెద్దలు, ఎస్.కె రంజాన్ తదితరులు పాల్గొన్నారు



### విద్యుత్ సమస్య లేని గ్రామాలుగా
# తీర్చిదిద్దుతాం: కెఎల్ఆర్

### నెల రోజుల్లో సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫర్మర్లు, లైన్ల మార్పులు చేస్తాం

### మంత్రి భట్టితో రూ.11కోట్ల ఆధునీకరణ పనులకు శ్రీకారం

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో ఓల్టేజ్ తో డ్రిప్ కావటం, ట్రాన్స్ ఫర్మర్లు, సబ్ స్టేషన్లు లేక పల్లెలు, రైతులు విద్యుత్ సమస్యతో..బాధపడుతున్నారని కాంగ్రెస్ నేతలు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి తెచ్చారు.కరెంట్ సమస్యపై స్పందించిన మాజీఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కేఎల్ఆర్... వెంటనే విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు.సీఎండీ, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి టెండర్ల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని కిచ్చెన్న కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలో రూ.11 కోట్ల బడ్జెట్ ప్రతిపాదనలను విద్యుత్ శాఖ ముందు ఉంచారు.డీఈ, ఎస్ఈ, ఏఈల నుంచి పూర్తి వివరాలను తెలుసుకున్న లక్ష్మారెడ్డి... డిప్యూటీ సీఎం భట్టి తో ప్రజాభవన్ లో భేటీ అయ్యారు.విద్యుత్ శాఖ మంజూరు చేసే నూతన సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫర్మర్లు, కొత్త లైన్ల శంకుస్థాపనలకు రావాలని విక్రమార్క గారిని కిచ్చెన్నగారు ఆహ్వానించారు.




### ఉన్నత పాఠశాల నందు మహిళా శిశు సంక్షేమ శాఖ
# వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం

మన సాక్షి గొంతిక గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 28విజయ భాస్కర్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలను నివారించడం, బాల కార్మికులను నిర్మూలించడం, మరియు వివిధ హింసల నుండి పిల్లలను రక్షించడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ గారూ హాజరై మాట్లాడుతూ బాలలందరు శ్వేతాయుత వాతావరణం లో పెరగాలని, చిన్న వయస్సులో పెళ్ళిలు చేయడం చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే సమస్యలు, నష్టాలు గురించి అవగాహన కల్పించారు, మరియు బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు కావాలని అన్నారు. చిన్న వయసు నుండి లక్ష్యం పెట్టుకొని చదవాలని, చదువు ఒక్కటే మన భవిష్యత్తు ను మార్చగలదు అని అన్నారు. బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టం గురించి తెలియజేస్తూ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ చట్టం రూపొందించారని,ఈ చట్టంలో బాలబాలికలకు సమానమైన రక్షణ లభిస్తుంది, ఇటీవల కాలంలో ప్రతి చోట ఎదురవుతున్న సమస్య లైంగిక వేధింపులు, కాబట్టి బాలలు ఎవరి నుంచైనా ఇలాంటి వేధింపులకు గురవుతున్నట్లు తెలిస్తే వెంటనే 100 లేదా 1098కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి అని అన్నారు. ఉమెన్ హబ్ కో ఆర్డినేటర్ జోష్న మాట్లాడుతూ దేశ భవిష్యత్తు పిల్లల పైన ఆధారపడి ఉందని, అందుకు బాలల అభివృద్ధి దేశాభివృద్ధి అని పిల్లలు ఆరోగ్య వంతం గా విద్యాతో పాటుగా ఆటలలో రాణించాలని అన్నారు, భేటీ బచావో భేటీ పడవో మరియు మహిళా సాధికారత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉమెన్ హబ్ కో ఆర్డినేటర్ జోష్న, మరియు సిబ్బంది సరోజ, చైల్డ్ లైన్ సిబ్బంది నవీన్, ఇంచార్జ్ హెడ్ మాస్టర్ జయ ప్రకాష్, మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .

# ఎల్లంపల్లి ప్రాజెక్ట ను సందర్శించిన
# ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని// రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అంతర్గం మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నీటితో నిండిపోవడంతో, 62 గేట్లు ఉండగా 40 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు ఎమ్మెల్యే వివరించారు.ప్రస్తుతం ప్రాజెక్టులో సుమారు 3.5 మీటర్ల నీటి ఎత్తు నమోదు కాగా, దాదాపు 7 లక్షల క్యూసెక్ల నీరు ఇన్‌ఫ్లో వస్తుండగా, 6.5 లక్షల క్యూసెక్ల నీటిని ఔట్‌ఫ్లో ద్వారా విడుదల చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సంబంధిత ఇరిగేషన్ అధికారులతో సమావేశమై, నీటి పరిస్థితులు మారుతున్న ప్రతిసారీ ప్రజలకు, గ్రామ పంచాయతీలకు, సంబంధిత విభాగాల అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు.అలాగే వరుసగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నదీ తీర ప్రాంతాల్లో నివసించే వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ విభాగల అధ్యక్షులు తదితరులు ఉన్నారు

మన సాక్షి గొంతుక

శుక్రవారం29 ఆగస్టు2025



# పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా



శంషాబాద్, ఆగస్టు 29(మన సాక్షి గొంతుక)శంషాబాద్ మండలంలోని ననాజ్ పూర్ గ్రామంలో బహుజన విప్లవ వీరుడు, గోల్కొండ సింహం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం రేపు (29వ తేదీ, శుక్రవారం) ఉదయం 10.30 గంటలకు అంగరంగ వైభవంగా జరగనుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ హాజరై విగ్రహ ఆవిష్కరణ చేయనున్నారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి, మాజీ వైస్ ఎంపీపీ, ఫాక్స్ చైర్మన్‌లు, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, మీడియా మిత్రులు, పత్రికా సోదరులు, పోలీస్ బృందం, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారు."సమయపాలన పాటిస్తూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయండి" అని పార్టీ నాయకులు, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, నరసింహ సాయి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, కె. చంద్రారెడ్డి, నీళ్ల శ్రీధర్ గౌడ్ సహా సీనియర్ నేతలు పిలుపునిచ్చారు.

# బ్రిడ్జిపై నుండి దూకి యువకుడు ఆత్మహత్య.!



తిరుమలాయపాలెం ఆగస్టు28 లి(మన సాక్షి గొంతుక )మానసిక వ్యాధితో బాధపడుతూ బ్రిడ్జిపై నుండి దూకి ఓ యువకుడు ఆత్మహత్య



చేసుకున్నాడు. ఈ సంఘటన మంగళవారం తిరుమలాయపాలెం మండల పరిధిలోని రాకాసి తండా గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు, మహబూబాబాద్ జిల్లా,మరిపెడ మండలం, వీరారం గ్రామానికి చెందిన సిద్ధముల.ఆదెమ్మ తన చిన్న కుమారుడు మునేష్ (25) మానసిక వ్యాధితో బాధపడుతున్నాడని, తన పెద్ద కొడుకు, కోడలుతో కలిసి మంగళవారం సాయంత్రం సుమారు 09 గంటల సమయంలో వారి ఆటోలో చిలకోడుపాడు గ్రామంలో ఓ భూత వైద్యుడు వద్దకు తీసుకెళుతున్న క్రమంలో రాకాసి తండా బ్రిడ్జి సమీపానికి రాగానే రోడ్డుపై గుంతలు,బురద ఉన్నందున ఆటో నెమ్మదిగా వెళుతున్న క్రమంలో ఒక్కసారిగా మునేష్ ఆటోలోనుండి కిందకు దూకి వెంటనే బ్రిడ్జిపై నుండి ఏటిలోకి దూకి ఆత్మహత్య కు పాల్పడినట్లు వారు తెలిపారు.కుటుంబ సభ్యులు యువకుడి ఆచూకీ గుర్తించేందుకు ప్రయత్నించిన రాత్రి సమయం కావడంతో అతడి ఆచూకీ లభించలేదు.! గురువారం గ్రామస్తులతో కలిసి సహాయక చర్యలు చేపట్టినప్పటికీ ఆ యువకుడి మృతదేహాన్ని గుర్తించలేకపోయారు. మరుసటి రోజు గురువారం ఉదయం మృతదేహం లభ్యం కావడంతో మృతుడి అన్నయ్య ఉప్పలయ్య ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



# అంజనీ పుత్ర ఆధ్వర్యంలో ఘనంగా అన్న దాన కార్యక్రమం

మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా మంచిర్యాల.....
వినాయక నవ రాత్రోత్సవాల్లో మొదటి రోజు న అన్న దానం 2000 వేల మందికి పైగా ఘనంగా నిర్వహించారు.ప్రజలు అన్నదాతా సుఖీభవ అంటూ భక్తుల ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ అన్ని దానాల్లో అన్న దానం గొప్పదని. సామాజిక కార్యక్రమాలలో అంజనీ పుత్ర సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో అంజనీ పుత్ర అన్నదాన కార్యక్రమాలకు ప్రత్యేక స్థానం ఏర్పడింది. దాదాపు వినాయక ప్రతిమ ప్రతిష్ఠించిన ప్రతిచోటా అన్నదానం తప్పనిసరయింది. జనాభా సంఖ్యకు అనుగుణంగా భారీగానే అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లుసూరినేనీ కిషన్, కాసర్ల సదానందం, డైరెక్టర్ లు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుండి ఏ ఒక్క గవర్నమెంట్ ఆఫీసును తీసుకెళ్లనివ్వం

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య




( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో చంద్రయ్య ముదిరాజ్ మాట్లాడుతూ :- మహేశ్వరం నియోజక వర్గం కేంద్రంలో సబ్ రిజిస్టర్ ఆఫీస్ గత 30 సంవత్సరాల నుండి నడుస్తుంది.. అట్టి ఆఫీసును కొంతమంది సొంత ప్రయోజనాల కోసం మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుండి మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిసి ఎట్టి పరిస్థితుల్లో కూడా సబ్ రిజిస్టర్ ఆఫీస్ మహేశ్వరం హెడ్ క్వార్టర్ లోనే ఉండాలి..మంఖాలలో వేద్దాం అనుకోవడం కరెక్ట్ కాదు అందరు కూడా పార్టీలకతీతంగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ ను హెడ్ క్వార్టర్ లోనే కొనసాగించడానికి సహకరించాలని తెలియజేస్తున్నాను... గత ప్రభుత్వ ఆయాయంలో మహేశ్వరం శాసన సభ్యురాలు మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి కృషితో సిరిగిరిపురం రెవిన్యూ పరిధిలోని 113 సర్వే నంబర్ లో 1-10 గుంటలు సబ్ రిజిస్టర్ ఆఫీస్ కు కేటాయించడం జరిగిందడానికి నిదర్శనం ఇక్కడ రెవెన్యూ అధికారులు స్థాపించిన బోర్డు నిదర్శనం దానికి సంబంధించిన ప్రొసీడింగ్ కూడా ఉంది.. ఇదంతా దృష్టిలో ఉంచుకొని పాలకులు గానీ అధికారులు గానీ ఆల్ పార్టీ లీడర్స్ గానీ సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఇక్కడే నిర్మించడానికి సహకరించాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా మంఖాల్ కు తరలిస్తే ఊరుకునేది లేదు..మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుండి ఒక్కొక్కటిగా ఆఫీసులను తరలించి హెడ్ క్వార్టర్ కు ఉనికి లేకుండా చేసే పని జరుగుతుంది అది ఒప్పుకొనే ప్రసక్తే లేదు ఎట్టి పరిస్థితుల్లో హెడ్ క్వార్టర్ లో అన్ని ఆఫీసులో ఉండాల్సిందే అందుకు అందరు కూడా సహకరించాల్సిందే ఈ విషయంలో అధికారులు గానీ పొలిటికల్ లీడర్స్ గానీ ఎట్టి పరిస్థితుల్లో సహకరించాల్సిందే సహకరించకపోతే న్యాయబద్ధంగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాము.. అలాగే ప్రభుత్వానికి సలహా సూచన మా డిమాండ్ కూడా.. సహకరించని యెడల న్యాయస్థానాలు, చట్టాలు ఉన్నాయి వాటన్నింటినీ ఉపయోగించుకుంటాం ఏ ఒక్క ఆఫీసును కూడా మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుంచి తీసుకెళ్లనివ్వం... ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునగపాటి నవీన్, పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ , గ్రామ శాఖ అధ్యక్షులు దిద్దు కృష్ణ యాదవ్, ఎం.ఏ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు..



# పద్మశాలి సంఘం యజ్ఞోపవితాలు,కండువాలు సమర్పణ

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బాలాపూర్ మండల కేంద్రంలో...గణపతి పండుగ సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం అధ్యక్షులు మసున రవికుమార్,మహేశ్వరం మండలం శ్రీరామ్ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి 21 అడుగుల యజ్ఞోపవితం,కండువా సమర్పించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు జడ్చాటి ఆంజనేయులు,రమేష్ కటకం,శ్రీహరి,సాక నారాయణ,గుర్రం శ్రీనివాస్,చెట్లపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.అలాగే మార్కండేయ పద్మశాలి సంఘం నుండి భీమనపల్లి వెంకటేష్,కంది బిక్షపతి,అంకం జగన్,పున్న వంశీ,కిట్టు తదితరులు హాజరయ్యారు.తరువాత, మన తెలంగాణ ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ స్వామివారికి 51 అడుగుల యజ్ఞోపవితం,కండువా సమర్పించడంతో పాటు,బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి మరియు కమిటీ సభ్యులకు ఈ కానుకను అందజేశారు.




# విద్యుత్ అమరవీరుల ఆశయాలను సాధిస్తాం

తిరుమలాయపాలెం ఆగస్టు 28 (మన సాక్షి గొంతుక )విద్యుత్ అమరవీరుల ఆశయాలను సాధించాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపునిచ్చారు గురువారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కామ్రేడ్ గజ్జల వెంకటయ్య భవనంలో జరిగిన విద్యుత్ అమరవీరులైన సత్తెనపల్లి రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు పద్మనాభుల సుధాకరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొమ్ము శ్రీను మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని వామపక్షాల ఆధ్వర్యంలో సాగిన మహా ఉద్యమంలో భాగంగా పోలీసు మూకలు జరిపిన కాల్పుల్లో భాగంగా సత్తెనపల్లి రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ రెడ్డిలు కాల్పుల్లో వీరమరణం పొందారని వారి త్యాగం ఎన్నటికీ వృధా కాదని ఫలితంగానే విద్యుత్ చార్జీలు పెంచాలంటే ప్రభుత్వాలు గడగడాల ఆడాల్సిన పరిస్థితి వచ్చిందని మీ ఆశయ సాధన కోసం ఎర్రజెండా బాటలో పయనిస్తామని మీ ఆశయాలను ముందుకు తీసే పోతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి నెరుసుల వెంకటేష్ బొడ్డు లక్ష్మీనారాయణ సొంటి వెంకటేశ్వర్లు పిడియాల రామారావు జాలా కన్నయ్య కే శంకర్ రేపాకుల భద్రం గోపాలకృష్ణ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికులతో దగ్గరుండి పనిచేస్తున్న కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ జానకిరామ్.



మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధిగా ఆగస్టు 28 విజయ భాస్కర్జోగులాంబ గద్వాల జిల్లా లో కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ పలు వార్డులలో తిరుగుతూ కార్మికులతో పనిచేయిస్తూ ఉదయం ఐదు గంటల నుండి 8:30 వరకు వార్డులలో పర్యటించారు ప్రజలకు మంచి భరోసా ఇస్తూ ఉత్సాహంగా చురుకుగా మున్సిపల్ కమిషనర్ అంటే ఇలా ఉండాలి అని అనిపించుకుంటూ ప్రజల్లో నైపుణ్యం పొందుతూ, శ్రమనే నా జీవితం అంటూ సాగుతున్న కమిషనర్ జానకిరామ్



# శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు.

మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏరియల్ మార్గం ద్వారా పెద్దపల్లి జిల్లా లోని గోలి వాడ పంప్ హౌస్ వద్ద ఉన్న హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అంతర్గాం లోని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ను సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి, టి పి సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టుకు వస్తున్న వరద, ప్రస్తుతం ఉన్న నీటి నిలువ, దిగువకు వదులుతున్న వరద మొదలగు వివరాలను ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందిగా ఉండాలని, వరద ముగిసే సమయానికి ప్రాజెక్టు నీటి నిల్వ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని సీఎం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వరద పెరిగే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారుగోదావరి నీటిని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా జంక్షన్ లాగా ఎల్లంపల్లి ప్రాజెక్టును ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని సీఎం తెలిపారు. నిపుణులు, ఇంజనీర్ల సూచనలు, సలహాలు తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ , అన్నారం, సుందిల్ల ప్రాజెక్టు పునరుద్ధరణ, మరమ్మత్తు అవకాశాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి వెంట ఇరిగేషన్ సి.ఈ. సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ. శ్రీనివాస్ గుప్తా, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, ఆర్డీవో గంగయ్య, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల స్థాయి నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభగల అధ్యక్షులు సోషల్ మీడియా తదితరులు ఉన్నారు

# ప్రజల్లో గుబులు పొంచివున్న ప్రమాదం.




మనస్సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 విజయ భాస్కర్గద్వాల మండలం, గొనుపాడు సమీపంలో ఉన్న ఈ బ్రిడ్జి పరిస్థితి అధ్వానంగా ఉన్నది..రాయచూరు వైపు వెళ్లే ప్రధాన రహదారి కూడా ఇదే కావడంతో నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయి అందులో జిల్లాలో ఎడతెరిపి లేని వర్షాల కారణంగా బ్రిడ్జి ప్రహరీగోడ మరింత బలహీనపడింది కాబట్టి కొద్దిగా అజాగ్రత్తగా ఉన్న పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది.ఇప్పటికైన అధికారులు స్పందించి బ్రిడ్జికి ఇరువైపులా ఉండే ప్రహరీ గోడను పునరుద్ధరణ చెయ్యాలని ప్రజల కోరుతున్నారు.

# అధికారులలల్లో మార్పు వచ్చేది ఎప్పుడు ... గ్రామానికి రోడ్డు వచ్చేది ఎప్పుడు



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కోలాన్ గూడా నుండి ఎలిమినేడు రోడ్డు మార్గాన వెళ్లాలంటే గ్రామస్తులకు చుక్కలు చూసినట్లుగానే ఉంది రోడ్లపై కంకర పైకి తేలి మూలమలుపుల దగ్గర బైకులపై కింద పడుతున్నప్పటికీ ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోని అధికారులు ముఖ్యంగా.. ఎమ్మెల్యే దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లినప్పటికీ గత పది సంవత్సరాల నుండి ఇప్పటివరకు పరిష్కారం దొరకకపోవడంతో.. గ్రామస్తులు.. ఇకనైనా అధికారులు పట్టించుకోని వెంటనే రోడ్డు మనమత్తులు చేయాలని కోరుతున్నారు అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డ్ మెంబర్లు నాయకులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ కూడా పట్టించుకోకపోవడంతో... గ్రామస్తులందరూ ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది మహేశ్వరం కందుకూర్ మధ్యలో... ఫ్యూచర్ సిటీ ఉంది అంటూ ఎంతో గొప్పగా చెప్పుకునే... గ్రామాలకు ఆనుకొని ఉన్న రోడ్ల పరిస్థితి అద్వానంగా తయారు కావడంతో.. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని శాశ్వత పరిష్కారం చూపిస్తారని గ్రామస్తులు వేడుకుంటున్నారు

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన కౌశిక హరి



మన //సాక్షి// గొంతుక //గోదావరిఖని//పెద్దపల్లి 12వ వార్డు మాజీ కౌన్సిలర్ నాంసాని సరేష్ బాబు తండ్రి మోహన్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా లిబిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరి గురువారం పెద్దపల్లి పట్టణంలోని సాగర్ రోడ్ లో వారి నివాసంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతి చెందిన మోహన్ చిత్రపటం వద్ద పూల గూష్పం ఉంచి నివాళులు అర్పించారు. ముత్యం లక్ష్మణ్ గౌడ్, శంకర్, మహేష్ పరామర్శించిన వారిలో ఉన్నారు



మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 విజయభాస్కర్కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు భరోసా కరువు%ఎ%కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించిన మాజీ మున్సిపల్ చైర్మన్ విలేకరుల సమావేశంలో వెల్లడించిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ సెప్టెంబర్ 6న లేదా 10న కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు మరి కొంతమంది నాయకులు, కార్యకర్తలు చేరుతున్నట్టు వెల్లడించారు

# అభిమానంతో రక్తదానం చేసిన నాయకుడు...



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భారతి దంపతుల వివాహ దినోత్సవ సందర్భంగా హైదరాబాదులో చిరంజీవి బ్లడ్ బ్యాంక్ వద్ద తెలంగాణ రాష్ట్ర వైఎస్ఆర్ అభిమాని బొడ్డు ప్రవీణ్ గత 15 సంవత్సరాలుగా బ్లడ్ డొనేషన్ చేయడం జరుగుతుంది. అనంతరం వారు మాట్లాడుతూ ఆ దేవుడి ఆశీస్సులు, వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో ప్రజల ఆశీస్సులు జగనన్న కుటుంబానికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

# గణనాథడు పూజలో పాల్గొన్న.సద్దలోని పల్లి గ్రామ ప్రజలు.



మన సాక్షి గొంతిక గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 విజయభాస్కర్ జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోని పల్లి గ్రామంలో నేడు గణనాథుని పూజ సంప్రదాయకంగా.. పూలు పండ్లు కొబ్బరి టెంకాయలతో స్వామి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో అర్చకులు పాండు స్వామి,కుమ్మరి తిమ్మప్ప, దరఖాస్ కుసులన్న, దాసరి కృష్ణయ్య,మేకల రామకృష్ణ,బంద్రోతూ కృష్ణయ్య,ఎల్లప్ప లవన్న,బెల్లం రవి, గౌళ్ళ రఘుపతులు, డీలర్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృశ్య మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల ప్రజలు ఆయా గ్రామాల్లో వర్షాల కారణంగా ఎవరు బయటకు వెళ్ళరాదని తాసిల్దార్ రమాదేవి తెలిపారు.నాలుగు రోజుల వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణం శాఖ తెలపడం జరిగిందని.కావున వ్యవసాయ పనులకు గాని,చేపలు పట్టుటకు గానీ,పశువులు,గొర్రెలను తీసుకొని గాని ఎవరూ వెళ్లరాదని,పాత ఇండ్లలో,కూలిపోయే ఇండ్లలో వారిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని,వాగులు పరివాహక ప్రాంతాలైన గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్ని గ్రామల ప్రజలు అందరూ జాగ్రత్తగా ఉండాలని మీడియా ద్వారా తెలుపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# కొత్తూరు గ్రామ కురుమ సంఘం అధ్యక్షునిగా.. రవితేజ



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కొత్తూరు గ్రామంలో... నూతన కురుమ గ్రామ సంఘం అధ్యక్షునిగా చిన్న మూతి రవితేజ కురుమను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి.. గ్రామంలో కురుమ సంఘం నాయకులు మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఎగిడి సత్తయ్య కురుమ మరియు కందుకూర్ కురుమ సంఘం అధ్యక్షుడు అచ్చన్న పాండు కురుమ ఆధ్వర్యంలో... గ్రామ కురుమ సంగం అధ్యక్షునిగా చిన్న మూతి రవితేజను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులుగా దయ్యాల అనిల్ కుర్మా మరియు దయ్యాల సురేష్ కుర్మా ప్రధాన కార్యదర్శిగా దయ్యాల శివకుమార్ కురుమ కోశాధికారిగా శంకర్ చెన్నయ్య కురుమ కార్యవర్గ సభ్యులుగా... దయ్యాల ప్రశాంత్ దయ్యాల మధు దయ్యాల సతీష్ దయ్యాల శివశంకర్ సలహాదారులుగా.. దయ్యాల నరసింహ పెద్ద కురుమ దయ్యాల రమేష్ కురుమ దయ్యాల శ్రీనివాస్ కురుమ దయ్యాల శ్రీకాంత్ కుర్మా దయ్యాల తిరుపతి కురుమ దయ్యాల ప్రశాంత్ కుర్మా దయ్యాల శేఖర్ కురుమ లను సంఘం ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు కురుమ సంఘం అధ్యక్షుడు ఎగిడి జగదీష్ కురుమ మాజీ సర్పంచ్ ప్రభాకర్ టి ఎన్ ఎస్ ఎఫ్ కందుకూరు మండల అధ్యక్షులు దయ్యాల శ్రీకాంత్ తదితరులు నాయకులు పాల్గొన్నారు చిన్న మూతి రవితేజ మాట్లాడుతూ... నన్ను నమ్మి ఈ బాధ్యతను అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ దొడ్డి కొమరయ్య ఆశయాల కోసం పోరాడుతానని కురుమ సంఘం అభివృద్ధి కొరకై పోరాడుతానని తెలియజేయడం జరిగింది

# అంతర్గం మండలంలో పనుల జాతర




మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు అంచనా విలువలు ఈ విధంగా ఉన్నాయి:బ్రాహ్మణపల్లి 255.45 లక్షలుసోమనపల్లి 273.87 లక్షలుఅకెనపల్లి 111.02 లక్షలుఎక్లాస్పూర్ 132.15 లక్షలుస్థానిక ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులతో ఈ పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఈ నగరానికి అభివృద్ధి చేయాలి అనే ఆలోచనతో ముందుకు వెళుతున్న ప్రతి నిరుపేద కుటుంబాలకు గుర్తించి తెలంగాణ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందే విధంగా చేస్తున్నాం ప్రజా ప్రభుత్వంలో ప్రతి గల్లీలో రోడ్లు మరియు డ్రైనేజీ లైటింగ్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలనీ కోరారు రామగుండంలో 1౭800 విద్యుత్ పవర్ ప్లాంట్ తీసుకో వస్తున్నాం అదేవిధంగా సింగరేణి 25 కోట్లతో నిధులతో సింగర్ అనే క్వార్టర్స్ ఏరియాలో రూట్స్ మరియు డ్రైనేజి వేస్తున్నాం




# పెన్షన్ దారులకు కాంగ్రెస్ ప్రభుత్వం 40 వేల బాకీ..

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 28 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో పెన్షన్లు పెంచుతానని చెప్పి 20 నెలలు గడుస్తున్నాయని పెన్షన్ దారులకు నలభై వేల రూపాయలు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం బాకీ ఉందని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు దుమల గంగారం మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎమ్మార్పీఎస్ రాయికల్ మండల ఇంచార్జి నక్క సతీష్ మాదిగ, మండల అధ్యక్షులు దొబ్బల వేణు గోపాల్ ఆధ్వర్యంలో ధర్మాజీపేట్, గ్రామంలో వృద్ధులు వికలాంగులతో ఒంటరి మహిళలు, సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంనికి ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం హాజరై మాట్లాడుతూవికలాంగులకు 4000 నుండి 6000 వరకు,వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు చేనేత కార్మికులు, ఆసరా చేయూత పెన్షన్లను 2000 నుండి 4000 వరకు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల తర్వాత కూడా ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచకుండా బకాయిలను చెల్లించకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 9న హైదరాబాదులో జరగబోయే మహాగర్జన విజయవంతం చెయ్యడంలో భాగంగా మండల సెప్టెంబర్ 01 న రాయికల్ సన్నాహక సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వస్తున్నారని రాయికల్ మండల పెన్షన్ దారులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మోతె రాజన్న, గంగరాజాం, ఎల్లయ్య, లక్ష్మణ్, రాకేష్, రఘు, గణేష్, మహేష్, లక్ష్మి, మల్లేశ్వరి, గంగు,దివ్యాంగులు పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.



# అంజనీ పుత్ర ఆధ్వర్యంలో మహా అన్న దానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి:మంచిర్యాల్, ఆగస్టు 28.వినాయక నవ రాత్రోత్సవాల్లో మొదటి రోజు అంజనిపుత్ర ఆధ్వర్యంలో మహా అన్న దానం సుమారు 2000 వేల మందికి నిర్వహించారు.ప్రజలు అన్నదాతా సుఖీభవ అంటూ భక్తుల ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ.....అన్ని దానాల్లో అన్న దానం గొప్పదని, సామాజిక కార్యక్రమాలలో అంజనీ పుత్ర సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమం లో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేనీ కిషన్, కాసర్ల సదాందం, డైరెక్టర్ లు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.విందు భోజనాలు...నోరూరించే హల్వా, జిలేబీ, ఒకవైపు.. చింతపండుతో చేసిన పులిహోర మరోవైపు. ఔరా అనిపించేలా వంకాయ మసాలా ఇంకో స్పెషల్. ఇక వెజ్ బిర్యానీ, పాలకూర పప్పు, మిక్స్డ్ వెజిటేబుల్ కర్రీ, సాంబార్, పెరుగు, టమాట, దోసకాయ చట్నీలు, పాపడాలు.. ఇదీ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాల్లో కనిపిస్తున్న మెనూ. వంటల విషయంలో అంజనీ పుత్ర సంస్థ ఎక్కడా తగ్గడంలేదు. అందుకు తగ్గట్టు భారీగా ఏర్పాట్లు చేసారు. చిన్న చిన్న గల్లీల్లో 1500 నుంచి 2000 మందికి భోజనాలు వడ్డించేందుకు ఏర్పాట్లు చేసారు... భక్తులకు కడుపునిండా వడ్డించేందుకు ఘనంగా ఏర్పాటు చేసి వడ్డించారు.. జిల్లా వ్యాప్తంగా అంజనీ పుత్ర గణపతి మండపం గురించి ప్రత్యేకంగా చర్చించుకునేలా వసతులు కల్పించారు.



## గణేషుడికి ప్రత్యేక పూజలు చేసిన సాత
## రాఘవేందర్ సుష్మ దంపతులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్డులో మాజీ సర్పంచ్ సాత ఆత్మలింగం ఇంటి ముందు గల గణేష్ యూత్ ఆధ్వర్యంలో 31 వ సారి ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మొదటి రోజు బుధవారం రాత్రి రాఘవేంద్ర సుష్మ దంపతులు గణేశుడికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, అరుణోదయ క్లబ్ అధ్యక్షుడు పాండురంగారెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయంలో క్రేచ్ ప్రారంభించిన జిఎం జి. దేవేందర్



మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి ఆగస్టు 28. మందమర్రి జిఎం కార్యాలయంలో క్రేచ్(శిశు సదనము ) మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మోటర్ బైక్స్ పార్కింగ్ షెడ్డును ప్రారంభించిన మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ..... సంస్థలో మహిళా ఉద్యోగులు రోజు రోజుకు పెరుగుతున్న తరుణంలో వారి సౌకర్యార్థం శిశు సదనమును నూతనంగా జి.ఎం ఆఫీసు ప్రాంగణం లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సదనము ఆరు ఏళ్ల లోపు పిల్లలను, కేర్ టేకర్ దగ్గర ఉండి చూసుకుంటారని మంచి వాతావరణం , ఆట బొమ్మలు, బెడ్స్, విలాసవంతంగా రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే మహిళా ఉద్యోగులు మోటర్ బైక్స్ నిలుపుకోవడానికి షెడ్డును ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ బైక్ స్టాండ్ ను కూడ ఈ రోజే ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ.... ఈ శిశు సదనము ఏర్పాటు చేయడం వల్ల మాకు ఎంతో ఆనందంగా ఉందని మహిళా ఉద్యోగులు జి.ఎంకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదనము ఏర్పాటు చేయడం వల్ల మాకు పని ఒత్తిడి చాలా వరకు తగ్గుతుందని, మేము ఇంకా రెట్టింపు ఉత్సాహంతో పని చేయగలుగుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ బి.సుదర్శనం, సి ఎం ఓ ఏ ఐ ప్రెసిడెంట్ రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ శంకరయ్య, సివిల్ ( ఎస్ ఈ) రాము, డి.జి.ఎం ( ఎఫ్ అండ్ ఏ ), ఆర్. వి ఎస్ ఆర్ కె. ప్రసాద్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి ఝా, ఐ ఈ డి ( ఎస్ ఈ ) కిరణ్ కుమార్, సివిల్, (ఎస్.ఇ) శ్రీధర్ గుర్తింపు సంఘం నాయకులు, జి.ఎం ఆఫీస్ అధికారులు, సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు, సూపర్వైజర్లు మహిళా ఉద్యోగులు, జి.ఎం ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మణికంఠ యూత్ అసోసియేషన్ కమిటీ
## ఆధ్వర్యంలో వినాయక పూజలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడ గ్రామం 15వ వార్డులో శ్రీ మణికంఠ యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీమహావిష్ణు దశావతారలతో అద్భుతంగా వినాయకుని మండపాన్ని అలంకరించి, భక్తిశ్రద్ధలతో, ప్రత్యేక పూజలు చేసి, లంబోదర స్వామిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు అందించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు అక్షింతలతో శ్రీ మహా విష్ణు ఆశీర్వదించే గణనాథుడని భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కాకి జ్ఞానేశ్వర్ గౌడ్, బతోజు శ్రీకాంత్ చారి, కాసోజు ప్రశాంత్ చారి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు గణేష్ యూత్ ఆధ్వర్యంలో
## అన్నదాన కార్యక్రమం




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్డులో మాజీ సర్పంచ్ ఆత్మలింగం ఇంటి ముందు గణేష్ యూత్ ఆధ్వర్యంలో నేడు శుక్రవారం సాత ఆత్మలింగం, జూలకంటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండల, మున్సిపల్ ప్రజలు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కమిటీ సభ్యులు కోరారు.



## రామనబోయిన ముత్తయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

తిరుమలాయపాలెం ఆగస్టు 28 (మన సాక్షి గొంతుక) మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన సిపిఎం నాయకుడు రామనబోయిన ముత్తయ్య 95 సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రముఖులు ముత్తయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మృతునికి ఇద్దరు కుమారులు రామన్న బోయిన వెంకటేశ్వర్లు రామనబోయిన రవి కుమార్తె రమణ కలరు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు సీనియర్ న్యాయవాది టెంకటి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మండల కమిటీ సభ్యులు పప్పుల ప్రసాద్ పద్మనాభుల సుధాకర్ కాంపాటి బాబురావు దొండేటి నిర్మల్ రావు పప్పుల ఉపేందర్ పిట్టల పాపారావు పప్పుల చిన ఉపేందర్ సిపిఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు గ్రామ శాఖ కార్యదర్శి ఫులు గుజ్జు వెంకటస్వామి వడ్లమూడి వెంకన్న బి ఆర్ ఎస్ మండల నాయకులు సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్ కాంగ్రెస్ నాయకులు చామకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ
## చేసిన ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల కేంద్రంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %-% సర్వాయి పాపన్న తెలంగాణ వీరస్వాతంత్ర్య సమరయోధుడని, ఆయన పోరాటమే నేటి తరానికి స్ఫూర్తి కావాలని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడిన పాపన్నను గుర్తుంచుకోవడం ప్రతి తెలంగాణవాసి కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగొని శ్రీనివాస్ గౌడ్, కుప్పభారతి రాములు గౌడ్, మాజీ ఎంపీపీ చలమల జగదీశ్వర్ రెడ్డి ,మండల అధ్యక్షులు తగుళ్ల సర్వయ్య, గౌడ సంఘం మండల అధ్యక్షులు అయిత గోని వెంకటేశం గౌడ్ ఉపాధ్యక్షులు లాలయ్య గౌడ్, మండాది సైదులు, ప్రధాన కార్యదర్శి రావుల సైదులు (ఆర్ ఎస్) పట్టణ అధ్యక్షులు రావుల సైదులు, జిల్లా, మండల నాయకులు, కమతం జగదీశ్వర్ రెడ్డి, మేడి వెంకన్న, చలమల యాదవ రెడ్డి, తగుళ్ల యాదయ్య, గాలి కొండలు, బల్గూరి శంకర్ గౌడ్, బల్గూరి నగేష్, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్
తిరుమలాయపాలెం మన సాక్షి గొంతుక



ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని. కాంగ్రెస్ పార్టీ. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్.పత్రిక ప్రకటన ద్వారా ప్రజలకు సూచించాన చేశారు.. రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు, వాగులు,చెరువుల దగ్గరికి వెళ్ళొద్దని కోరారు, రైతులు పొలంలో ఉన్న బావుల దగ్గర వెళ్లేటప్పుడు పూర్తిగా గమనించి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు అలాగే పిల్లలను బయటకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..వర్షాల కారణంగా రోడ్లు మునిగిపోవడం, మురుగునీరు ఉప్పొంగడం,వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని,అవసరమైతే తప్ప బయటికి రావద్దని విజ్ఞప్తి చేస్తున్నాను అధికారులు కూడా అప్రమత్తమై. ఎటువంటి ఆస్తి మరియు ప్రాణ నష్టం జరగకుండా. ముందస్తు చర్యలు చేపట్టాలని అవసరమైన చోట పునరావస్తు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియజేస్తున్నాను,



## గుర్రంపోడు మండల
## ప్రెస్‌క్లబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జై వీర్‌రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:
గుర్రంపోడు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మండల ప్రెస్ క్లబ్ ను గురువారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న పాత్రికేయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్,ఎస్ఐ మధు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్,నాయకులు కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి, చనమల్ల జగదీశ్వర్ రెడ్డి యాదవ రెడ్డి, జాల చిన్న సత్తయ్య యాదవ్,తగుళ్ల యాదయ్య,మాజీ సర్పంచ్ సయ్యద్ మియా,ఉప సర్పంచ్ పగిళ్ల లాలయ్య,నాగార్జునసాగర్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమతం జగదీశ్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేడి వెంకన్న,యాదగిరి రెడ్డి,మండల ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 28
చేగుంట మండలం చందాయిపేట గ్రామానికి చెందిన,తలారి నర్సయ్య మరణించిన విషయం తెలుసుకున్న చేగుంట యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు,ఈ కార్యక్రమంలో పబ్బ నగేష్ గుప్తా,ముజామిల్,తలారి భిక్షపతి,తలారి శంకర్,చిట్టబోయిన శివరాములు,తలారి శంకర్,చిట్టబోయిన సాయికుమార్,తలారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గుర్తింపు సంఘం లేవనెత్తిన సమస్యలను

# వెంటనే పరిష్కరిస్తాం

మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి, ఆగస్టు 28.మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అధ్యక్షతన గుర్తింపు సంఘం (ఏ.ఐ.టి.యు.సి) యూనియన్ తో 9వ, స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించారు.సింగరేణి కార్మికుల పలు సమస్యలపై జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు కార్మిక సంఘం (ఏ.ఐ.టి.యు.సి) రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఏ.ఐ.టి.యు.సి నాయకులతో నిర్మాణాత్మక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో జి.ఎం జి.దేవేందర్ గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ... సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకత లో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది అని సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రదాన్యతను ఇస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, కే.కే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏరియా స్టోర్స్ డీ.జీ.ఎం ఈ అండ్ ఎం సురేష్,ఇన్చార్జి ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి ఝా, ఐ.ఈ.డి,ఎస్.ఈ. కిరణ్ కుమార్, సివిల్ ఎస్.ఇ రాము,డి.వై.పి.ఎం సందీప్,బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఏఐటీయూసీ మందమర్రి వైస్ ప్రెసిడెంట్ సుదర్శనం, సీనియర్ అధికారులు, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వరద నీటిలో మునిగిన లారీ యార్డును పరిశీలించిన రామగుండం శాసనసభ్యులు

మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//గోదావరిఖని లారీ యజమానులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పట్టణం శివారు గోదావరి నది సమీపంలో ఉన్న రామగుండం లారీ యజమానుల సంక్షేమ సంఘం సంబంధించిన యార్డును ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి వెళ్లి పరిశీలించారు. గోదావరిఖని నదికి సమీపంలో ఉండడం వల్ల సుమారు లారీ యార్డులోని ఎకరం స్థలంలో భారీగా వరద నీరు చేరుకొంది. వర్షం వచ్చిందంటే చాలు లారీ యార్డు నీట మునుగుతుంది. ఇదే క్రమంలో ఈరోజు ఉదయం నుంచి భారీగా వరద నీరు యార్డులోకి వచ్చి రెండు లారీలు నీటి మునిగాయి. అప్రమత్తమైన యజమానులు వాటిని జాగ్రత్తగా బయటకు తీశారు. అయితే లారీ యజమానులు ఎవరు అధైర్య పడవద్దని, వారికి అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే దృష్టికి తీసుకురావాలని అన్నారు. లారీ అసోసియేషన్ కార్యాలయం, లారీల యార్డు పరిశీలించిన అనంతరం లారీల యజమానులతో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే వెంట అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి లారీ యజమానులు, డ్రైవర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



## సమసమాజ నిర్మాణం కోసం పోరాడిన ఆనాటి

# నేతలే నేటి తరానికి ఆదర్శం

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్పేద ప్రజలకోసం తమ జీవితాలను అంకితం చేసి పోరాడిన నాటి అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకోసం నేటితరం కమ్యూనిస్టులు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి అన్నారు.శుక్రవారం సిపిఐ సీనియర్ నేత మంగళగిరి రామాంజనం సతీమణి లీలావతి ప్రథమ వర్ధంతి సభ సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అధ్యక్షతన మధిర పట్టణం సిద్ధార్థ బజార్ లో జరిగింది.ముందుగా నేతలు మంగళగిరి లీలావతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో బెజవాడ రవిబాబు,మందడపు రాణి మాట్లాడారు.ప్రజా సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ ఉద్యమించిన పోరాటాల్లో మంగళగిరిలో లీలావతి తన భర్త రామాంజనంతో కలిసి అనేక ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారన్నారు.5 దశాబ్దాల కిందట ఎర్రజెండాతో పెనవేసుకున్న ఆమె జీవితం కడదాకా పోరాట స్ఫూర్తితోనే కొనసాగింది అన్నారు.వివిధ వర్గాల పీడిత ప్రజలకు మద్దతుగా నిలిచే విషయంలో భర్త రామాంజనంతో కలిసి లీలావతి నడిచారన్నారు.సమసమాజ నిర్మాణం కోసం పోరాడిన ఆనాటి లీలావతి లాంటి నేతలే నేటి తరానికి ఆదర్శం అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ఏ రహీం, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్,తలారి రమేష్,శిరివెరి శ్రీనివాసరావు,పరచూరి రాము,నీరుకొండ మురళి,కొండూరి నాగేశ్వరరావు,ఊట్ల రామకృష్ణ,మచ్చ వెంకటేశ్వరరావు, నరసింహారావు,వి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాలను పర్యవేక్షించిన దుబ్బాక

## నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి .





చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 28 మెదక్ జిల్లా చేగుంటం మండలం : చేగుంట బోనాల కొండాపూర్, పులిమామిడి, %బాజ% వాడా, కన్యారం తాండ ప్రాంతలలో పర్యటించి వరద బాధితులతో మాట్లాడారు.గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలనుఅడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు..వచ్చే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలు రెవిన్యూ ,పోలీస్ ,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బందికి సహకరించాలని శ్రీనివాస్ రెడ్డి, , ప్రజలకు సూచించారు. భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలని అన్నారు. దెబ్బతిన్న ఇండ్లు , పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లు పరిశీలించారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు. జననష్టం జరగకుండా నష్ట నివారణ చర్యలను చేపడుతున్నామన్నారు .దెబ్బతిన్న రోడ్లను త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. పంట నష్టం .ఆస్తి నష్టం అంశాలను రెవిన్యూ యత్రాంగం అంచనాలు రూపొందిస్తున్నారన్నారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని వెల్లడించారు. ప్రజలకు పూర్తి అండగా ప్రభుత్వ యంత్రాంగం ఉందన్నారు..ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## అధిక వర్షపాతం వరదల వలన పదేపదే నష్టపోతున్న కలకోట మత్యకారులు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం కలకోట గ్రామంలో 40 సంవత్సరాలుగా హరిజన మత్స్య పారిశ్రామిక సాహర సంఘం ఏర్పడింది ఆనాటి ప్రభుత్వం వారు 203 మంది మాదిగ మాల కుటుంబాలను మత్స్యకారులుగా సొసైటీ ఏర్పాటు చేసి చాపల వృత్తిపై ఆధారపడి బ్రతుకుతున్నారు.కానీ ఈ సంవత్సరం కొన్ని అనివార్య కారణాల వలన చెరువులో చేపలు పట్టుకోలేకపోయారు.పదేపదే అధిక వర్షాభావ పరిస్థితుల వలన వరదలు రావడం వలన చేపలు మొత్తం చెరువులో 100 టన్నుల చాపలు వలలు జాలీలు పడవలు వరదకు కొట్టుకుపోవడం జరిగింది. ఇలా జరగటం వలన 203 మంది కుటుంబాలు రెండు సంవత్సరాలు చాపలు పెంపకమునకు పెట్టుబడి పెట్టడం జరిగింది.ఈ వరదల వలన చాపలు కొట్టకపోవడం వలన అప్పు తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది కావున అధికారులు ప్రభుత్వం వారు స్పందించి నష్టపోయిన మత్స్య కారులకు తగు న్యాయం చేయగలరని మత్స్యకారులు కోరుచున్నారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బలుగురి అచ్చయ్య, సంఘ సెక్రెటరీ యంగల రవి కుమార్,ఉపాధ్యక్షుడు తోటపల్లి జాషువా,డైరెక్టర్స్ ప్రభాకర్,సుందర్రావు,దావీదు బాబు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు మండలంలో

# జల ప్రళయం

## వేలాది ఎకరాల పంట నష్టం

పలు గ్రామాలను పరిశీలించిన, అధికారులు, సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 28 సోమవారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న ఎడతెరిపిలేని భారీ వర్షాల కారణంగా మండలంలో పలు గ్రామాలలో జల ప్రళయం సంభవించింది. మండలం లో పలు గ్రామాలలో వాగులు, వంకలు పొంగిపొర్లడంతో, రాకపోకలు పూర్తిగా స్తంభించాయి.దీంతో మండలం లో దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి,, తాసిల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో చిన్నారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జై భరత్ రెడ్డి, సర్వేయర్, రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామాలో వర్షానికి దెబ్బతిన్న ఇండ్ల ను పరిశీలించారు ,
పలు గ్రామాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు
వరద ధాటికి మండలంలోని ఇబ్రహీంపూర్ లో రోడ్లు కొట్టుకుపోయి దెబ్బతిన్నాయి, చందయపెట్,పొలంపల్లి,
పరీవాహక ప్రాంతంలోని వేలాది ఎకరాల వ్యవసాయ భూములు నీట మునిగాయి. వరి, ఇతర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పంట నష్టంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసి, రైతులకు ఆర్థిక సహాయం అందించాలని ప్రజలు మరియు రైతులు కోరుతున్నారు.ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,విజయపాల్ రెడ్డి,, కొండి శ్రీనివాస్,స్టాలిన్ నర్సిములు, కాషాబోయిన భాస్కర్,సంద్రు శ్రీకాంత్, అయిత పరంజ్యోతి, సాయికుమార్ గౌడ్,ఆగమయ్యా, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు ఆసుపత్రిలోని రోగులను ప్రైవేట్

# ఆసుపత్రులకు తరలింపు



మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా మంచిర్యాల జిల్లా గోదావరి నది ఒడ్డున ఉన్నటువంటి మాతా శిశు ఆసుపత్రిలోని రోగులను మంచిర్యాల పట్టణంలో గల ప్రైవేటు ఆసుపత్రులకు తరలిస్తున్నట్టు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు ఎగువ కురుస్తున్న వర్షాలతో శ్రీరామ్ సాగర్,కడెం ప్రాజెక్టుల నుండి భారీగా వరద నీరు వస్తుండడంతో ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా రోగులను ప్రైవేట్ హాస్పిటల్స్ కి తరలిస్తున్నామని వర్షాలు తగ్గేదాకా రోగులకు మెరుగైన వైద్యం అందించనున్నట్లు పేర్కొన్నారు.

# అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు




మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా మందమర్రిమంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం మందమర్రి పట్టణంలో గల సింగరేణి ఉద్యోగం చేస్తున్నటువంటి గంధం శ్రీకాంత్ ( 31 )సంవత్సరాలు మద్యం మత్తులో ఇంటి ముందు ఉన్నటువంటి మహిళ వయసుగల మహిళను తన ఇంట్లో పప్పు ఉడికిందో లేదో చూడాలని శ్రీకాంత్ కోరాడు శ్రీకాంత్ మాటవిని ఆ యొక్క మహిళ శ్రీకాంత్ ఇంట్లోకి వెళ్లడంతో యువకుడు మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని వెయ్యి రూపాయలు ఇస్తానని చెప్పిన మాట వినకపోతే చంపేస్తాను అంటూ బెదిరించడని బాధితురాలు మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు అనంతరం మందమరి ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నారు.



## గొల్లపెల్లి మండల కేంద్రంలో

# పిడుగు పాటుతో ఆస్థి నష్టం

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 28 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు ఎడతెరపకుండా ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి సిరికొండ శ్రీనివాస్ తండ్రి లక్ష్మిరాజం ఇంటి పైన పిడుగు ఒక్కసారిగా పిడుగు పడటంతో విషయాన్ని తెలుసుకున్న గొల్లపెల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ధ్వంసమైన ఇంటి గోడలు గోడలు కులాయి ఇంట్లో కరెంట్ వైరింగ్ ఫ్రిడ్జ్,టీవీ, ఫ్యాన్లు, కరెంట్ సంబందించిన అన్ని వస్తువులు కాలిపోవడంతో పరిశీలిచారు. సిరికొండ శ్రీనివాస్ అధికారులను ప్రభుత్వం సహాయం అందించాలని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.